విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 09 ఆగస్టు 2025 8 పేజీలు

భారత గడ్డపై 100 ఏండ్ల చరిత్ర సిపిఐ పార్టీ ప్రస్తావన

9, 10 తేదీల్లో జరిగే సిపిఐ జిల్లా మహసభను జయప్రదం చేయండి

– సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర – పుత్తూరు : నగరి సిపిఐ పార్టీ నియోజకవర్గ ముఖ్యుల సమావేశం సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు

2లో

బి ఎన్ కంద్రిగ మండలం భవాని శంకరాపురం గ్రామం వద్ద బ్యాటరీ పరిశ్రమ ద్వారా వస్తున్న వ్యర్థాలు చెరువులోకి వెళు తున్న కలుషితనీరు

కోరలు చాస్తున్న... కాలుష్యం

- చెరువు లోకి వ్యర్థాలు.. ఆందోళనలో గ్రామస్తులు
- కోరలు చాస్తున్న కాలుష్యంతో ప్రజలు బెంబేలు
- గాలి, నీరు మరియు నేల వంటి పర్యావరణంలోని వివిధ భాగాలకు హాని

జీవన మనుగడలో జీవితానికి జీతం చాలా అవసరం ఆర్థిక వ్యవస్థలో భాగంగా పరిశ్రమలు కూడా ముఖ్యమైన భాగమే.. ఆధునిక జీవితానికి ఉద్యోగం చాలా కీలకంగా మారిపోయాయి నేటి దినాలలో ఇది ప్రకృతిపై మరియు ఆరోగ్యంగా కలిగిస్తుందని గ్రామీణ ప్రజలకు తెలియదు. పరిశ్రమలు వస్తే తమ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయని జీవితాలు బాగుపడతాయని ఆశతో పల్లె ప్రజలు ఎదురు చూశారు.పరిశ్రమలు ద్వారా ఆప్రాంతవాసులకు గుదిబండగా ప్రాణాంతకంగా తయారవుతాయని తెలియని పరిస్థితి మరి ఇప్పుడు పరిశ్రమల ద్వారా కాలుష్య కారకాలు విడుదల కావడంతో కాలుష్యం యొక్కప్రభావాలు అనారోగ్య ఖర్చులకు ఎక్కువగా దారితీస్తున్నది.

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ: కోరలు చాస్తున్న కాలుష్యంతో ప్రజలు బెంబేలెత్తుతున్న సంఘటన మండలంలోని భవాని శంకరాపురం పంచాయతీలో చోటు చేసుకుంటున్నది. గ్రామ పొలాల సరిహద్దులలో రెండు సంవత్సరాల క్రితం బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమ ద్వారా కాలుష్యం తో పాటు పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ పదార్థాల వలనే గాలి, నీరు మరియు నేల వంటి పర్యావరణంలోని వివిధ భాగాలకు హాని కలిగిస్తుంది. దీని వలన అనేక పర్యావరణ మరియు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.బ్యాటరీ పరిశ్రమ కాలుష్యానికి ప్రధానంగా బ్యాటరీల ఉత్పత్తి, వినియోగం, పారవేయడం వంటి దశల్లో అనేక పర్యావరణ

2లో

శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

విశేషంగా ఆకట్టుకున్న అష్టలక్ష్మీ మండపం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనా మార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సాంప్రదాయ పుష్పాలతో ఆరాధించారు. అమ్మవారిని 9 గ్రంథులతో (నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు

2లో

జిల్లా మహాసభలకు

అరుణ తోరణాలతో ఎరుపెక్కిన నగరి

- మొదటిసారి జిల్లా 24వ సిపిఐ మహాసభలకు ఆతిథ్యం
- నేడు భారీ ప్రదర్శన, బహిరంగ సభ, 10న ప్రతినిధుల మహాసభ
- హాజరు కానున్న సిపిఐ అగ్రనేత డాక్టర్ కె.నారాయణ
- జిల్లా వ్యాప్తంగా కదలిరానున్న పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర – తిరుపతి : భారత కమ్యూనిస్టు పార్టీ చిత్తూరు జిల్లా మహాసభలకు మొదటిసారిగా నగిరి పట్టణం వేదికగానుంది. ఈనెల 9,10 తేదీల్లో 24 వ జిల్లా మహాసభలు కామ్రేడ్ వసుమతి దేవి ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడనున్నాయి. 9వ తేదీన పట్టణంలో ఓంశక్తి గుడి నుండి భారీ ప్రదర్శన నిర్వహించి సాయంత్రం ఆర్టీసి బస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహించ నున్నారు.ఈ మహాసభలకు ప్రధాన వక్తగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పాల్గొననున్నారు.

2లో

కాలుష్యం

(మొదటి పేజీ తరువాయి) సమస్యలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా, విషపూరిత పదార్థలైన సీసం, పాదరసం, కాడ్మియం, లిథియం వంటివి కాలుష్యానికి కారణమవుతాయి. ఇవి గాలి, నీరు, నేలను కలుషితం చేయడానికి ప్రధాన కారణం. బ్యాటరీ పరిశ్రమలో ఉపయోగించే రసాయనాలు, లోహాలు గాలి, నీరు, నేలల్లో కలిసి కాలుష్య కారకాలుగా మారతాయి. ముఖ్యంగా సీసం, పాదరసం, మాంగనీస్, జింక్ వంటివి పర్యావరణంలోకి విడుదలవుతాయి. బ్యాటరీ పరిశ్రమ కాలుష్యానికి సంబంధించిన కలిగే నష్టాలు

లిథియం-అయాన్ బ్యాటరీలు: ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఉపయోగించే లిథియం-అయాన్ బ్యాటరీల ఉత్పత్తిలో ఖనిజాల వెలికితీత, ప్రాసెసింగ్, రీసైక్లింగ్ ప్రక్రియల్లో పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. లిథియం, కోబాల్ట్ వంటి ఖనిజాల వెలికితీత, ప్రాసెసింగ్ నీటి కాలుష్యానికి, భూమి క్షీణతకు దారితీస్తుంది. వ్యవసాయ సాగిస్తున్న భూమి లోకిచొచ్చుకుపోవడంతో భూమి సారవంతం తగ్గిపోయి రైతులకు నష్టం వాటిల్లుతుంది. పరిశ్రమ యాజమాన్యం విడుదల చేస్తున్న వ్యర్థాలు గ్రామ పడమటి భాగాన ఉన్న పడమటి చెరువులోకి ప్రవేశిస్తున్నాయి. ఈ చెరువులో గ్రామానికి త్రాగునీరు అందించే బోర్లు ఉన్నాయి. ఈ బోర్లకి కలుషితమైనటువంటి వ్యర్థాలు కలిసి పోవడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి గతంలో పశువులు చెరువులో నీరు తాగిన సందర్భాలు ఉన్నాయి. ఆ సమయంలో రెండు దూడలు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకుని ఉన్నాయని సమాచారం చెరువులోని గ్రామానికి అందించే చేతి బోర్లు రెండు ఉన్నాయి. ఆ నీరు తాగడంతో మనుషులకు దురదలు, జ్వరాలు, రకరకాల సమస్యలు తలెత్తుతున్నాయి పరిశ్రమల నుండి వెలువడే పొగ, దుమ్ము మరియు విషవాయువులు గాలిని కలుషితం చేసి శ్వాస కోశ వ్యాధులేకాక ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది. మానవ ఆరోగ్యం పై పారిశ్రామిక పరిశుద్దమైన నీటి ప్రభావాలతో కలిగే వ్యాధులు , కలరా, విరోచనాలు, హెపటైటిస్ ఎ, టైఫాయిడ్, మలేరియా, టీబీ వ్యాధులు సోకవచ్చు. ఆర్థిక అభివృద్ధికి పరిశ్రమలు అన్ని విధాల కీలకమైనప్పటికీ పరిశ్రమ ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తుంది. మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుంది. ఇవన్నీ మానవ జీవన విధానాన్ని మెరుగుపరుస్తాయి కానీ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్నప్పటికీ వాటి పర్యావరణ ప్రభావాన్ని పర్యవేక్షించడం మరియు పారిశ్రామిక నీటి కాలుష్యాన్ని తగ్గించే మార్గాలను కనుగొనడం చాలా ముఖ్యం

వ్యర్థాలు...నేలను కలుషితం చేయడమే కాకుండా తద్వారా మానవ ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎరుపెక్కిన నగరి

(మొదటి పేజీ తరువాయి) అలాగే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు డి.జగదీష్ పి.హరినాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు ప్రసంగించనున్నారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, యువజన విద్యార్థులు,రైతాంగం మహిళలు పెద్ద సంఖ్యలో ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొంటున్నారు. రెండవ రోజు జిల్లా వ్యాప్తంగా ఎంపిక కాబడ్డ ప్రతినిధులతో వసు మతి దేవీ హాల్‌లో సభ నిర్వహించనున్నారు. మహాసభలో గత మూడు సంవత్సరాలగా పార్టీ చేపట్టిన వివిధ కార్యక్రమాలను, ఉద్యమాలు సింహావలోకనం చేసుకుని భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలను మహాసభ రూపకల్పన చేసే వేదిక కాబోతుంది.చిత్తూరు జిల్లా వెనుకబడి తనం, సాగునీరు, త్రాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు ఉపాధి, రైతాంగ సమస్యల పైన పలు తీర్మానాలను ప్రవేశపెట్ట నున్నారు. చివరగా మరో మూడు సంవత్సరాల పాటు కార్యక్రమాలను దిగ్విజయంగా న్విర్వహించడానికి అవసరమైన పద్ధతుల్లో నూతన నాయకత్వాన్ని మహాసభ ఎన్నుకోబోతున్నది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు సహాయ కార్యదర్శి టి. జనార్దన్, నగిరి ఏరియా కార్యదర్శి ఎ. కోదండం ఆధ్వర్యంలో పలు నిర్వహణ కమిటీలను నియమించుకుని మహాసభ దిగ్విజ యం కోసం ఏర్పాట్లను ముమ్మరం గావిస్తున్నారు. పట్టణంలో వివిధ వర్గాల ప్రజలు స్థానికులు, వ్యాపారస్తులు మహాసభ జయప్రదానికి ఇతోధికంగా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. పట్టణ కార్యదర్శి వేలన్, బషీర్ భాష, మురళి,శేఖర్ సుబ్రమణ్యం, విజయ్, చినరాజ్,ముత్తు, యేసు తదితరులు మహాసభ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటున్నారు.

శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

(మొదటి పేజీ తరువాయి) వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్టత, ఆచరించవలసిన విధానాన్ని తెలియ చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది.ఈ సందర్భంగా టిటిడి ఈవో జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతంలో పాల్గొన్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామన్నారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా టిటిడికి చెందిన 52 ఆలయాల్లో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల కుంకుమ ప్యాకెట్లు, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తక ప్రసాదాలను అందించామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకున్న వ్రత మండపంటిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరి ంచారు. ఇందులో బత్తాయి, ఆపిల్ వంటి ఫలాలు, వివిధ సంప్రదాయ పుష్పా లతో వ్రత మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. మండపం పైభాగంలో గజ లక్ష్మీ అమ్మవారు, కింది భాగంలో రెండు వైపుల ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్థాన మండపాన్ని అష్టలక్ష్మి మూర్తులతో, రోజాలు, తామరపూలు లాంటి రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరి ంచారు. చెన్నైకి చెందిన దాత విరాళంతో పుష్పాలంకరణ చేపట్టామని ఉద్యాన వన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. భక్తులందరూ వ్రతాన్ని వీక్షించేందుకు వీలుగా ఆస్థాన మండపంలో, పుష్కరిణి వద్ద, వాహన మండపం వద్ద, ఫ్లైడే గార్డెన్స్, తొలప్ప గార్డెన్ వద్ద కలిపి 5 ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణ రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, భానుప్రకాశ్ రెడ్డి, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ దాలర్స్ దివాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, హెడిపిపి సెక్రటరీ శ్రీరాం రఘునాథ్, విజివోలు సురేంద్ర, రాంకుమార్ , ఏఈవో దేవరాజులు, ఆలయ అర్చకులు శ్రీనివాస చార్యులు, బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ప్రసాద్, సుభాష్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయ బలిజి అలుగు మహోత్సవంలో
ద్రౌపదీ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీ సమేత శ్రీ ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం శ్రీకృష్ణదేవ రాయ పుత్తూరు మండల బలిజి అలుగు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రౌపదీ దేవి అమ్మవారికి సారెతో గేట్ పుత్తూరు పిల్లా రేపటి రోడ్డు నుండి ఊరేగింపు ప్రారంభమై బలిజ భవనానికి చేరింది. అక్కడ నుండి పసుపు, కుంకుమ, పట్టు వస్త్ర ములతో పాటు మంగళ వాయిద్యాలు, బ్యాండు మేళాలు, బాణాసంచా మధ్య భారీ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షుడు పసుపులేటి శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, పట్టణం, గ్రామీణ ప్రాంతాల నుండి బలిజ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాల మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని సగుటూరు గ్రామంలో శ్రీ బాల మృత్యుంజయ స్వామి ఆలయం నిర్మించి సంవత్సరం పూర్తి కావడంతో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ లెక్కల మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ బాల మృత్యుం జయ స్వామి, పార్వతి దేవి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో వేద పండితులు గణపతి పూజ, గోపూజ పుణ్యాహ వచనం, అఖండ దేవస్థాన కంకణ ధారణ, దీక్ష ధారణ, కలశ స్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమాలను నిర్వహించి పూజలు చేశారు. స్వామి అమ్మవార్లకు మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు పెట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. సాయంత్రం పున: పూజ, అంకురార్పణ, ధ్వజారోహణ, పరివార దేవతా హోమాలు, విశేష ఆరాధన ఏర్పాటు చేశారు. మూడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమం రెండవ రోజు కూడా వైభవంగా జరిగినది.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో అనేక పోరాటాలు సాగించి అనేక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన సిపిఐ పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా భూ పోరాటాలు జరిపినా గణత సిపిఐ పార్టీది, తెలంగాణలో నిజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు వ్యవసాయ కార్మికులకు పంచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీది. 100 సంవత్సరాలు సందర్భంగా నగరిలో జిల్లా మహాసభలు నిర్మించుకోవడం గొప్ప చరిత్ర ఈ మహాసభను ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.భారతదేశంలో వ్యవసాయ రంగపై ఆధారపడి వ్యవసాయ కార్మికుల సమస్యల పైన, ఉద్యోగ, కార్మిక ,స్కీం కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ కార్మికులగా అండగా ఉన్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఈరోజు నగరి నియోజకవర్గంలో అనేక సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తూ నిరంతరం ప్రజల చైతన్యపరిచి సమస్యల పరిష్కారంలో సిపిఐ పార్టీఅగ్రభాగాన ఉన్నది. ప్రజా సమస్యల ఉద్యోగ కార్మిక సమస్యలపైన పరిష్కారాన్ని పోరాటం చేస్తున్నది. నగరి నియోజకవర్గంలో ఉన్న ఉద్యోగ కార్మిక రైతన్న సమస్యల పైన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా రంగు నీళ్లకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీది ఈరోజు జిల్లా విడిపోయిన తర్వాత రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లా వెనకబడి జిల్లా ఈరోజు విద్యా రంగానికి సంబంధించిన యూనివర్సిటీలు కానీ,పేదలకు మంచి అందించేందుకు చెప్పుకోదగిన హాస్పిటల్స్ లేవు. కవున జిల్లాలో పేదల వైద్యం అందించే విధంగా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలి. కనీసం నగరి చిత్తూరుకు బస్సులు కూడా లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున అధికారులు స్పందించి నగరి నుంచి చిత్తూరు ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేశారు నగరిలో ప్రభుత్వ ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ కొండలను కొట్టాలని నాశనం చేసి కొంతమంది వారి స్వార్థానికి వాడుకోవడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాది ఈరోజు జిల్లాలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నది కాబట్టి జిల్లాలో టెక్స్టైల్ పార్కులో ఏర్పాటు చేసి పరిశ్రమల్ని నిర్మించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఆగస్టు 9 10 రెండు రోజులు జరుగు జిల్లా మహాసభల్లో చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి వ్యవసాయ రంగానికి సంబంధించి జిల్లాలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు కల్పించాలని విద్యా వైద్యం సదుపాయాల కల్పించాలని వీటన్నింటి పైన చర్చించి ఈ మహాసభలో భవిష్యత్తు పోరాట ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి దా నారాయణ సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరినాథ రెడ్డి జగదీష్ రామానాయుడు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు సహాయ కార్యదర్శి జనార్దన్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, సిపిఐ పార్టీ నాయకులు మురళి భాష,విజయ కుమార్, సుబ్రమణ్యం ముత్తు సురేష్ సతీష్ శేఖర్ రాజేంద్ర యువజనసంఘం%శీ% నాయకులు నేతాజీ సురేష్,ఏఐటియుసి పట్టణ నాయకులు నాగరాజు చినరాజ్ సతీష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన
మైనారిటీ నాయకుడు సంధాని

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి హజ్ యాత్రలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హైదరాబాదు నుండి హజ్ యాత్రను పూర్తి చేసుకున్న 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం హృదయపూర్వకమైన శుభాకాంక్షలు జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ సందాని తెలియజేశారు.

సమాజంలో కీలక పాత్ర విలేకరులదే

విశాలాంధ్ర-పూతలపట్టు: సమాజంలో కీలక పాత్ర వహించి పార్టీలకతీతంగా వార్తల రాసి ప్రజల మన్నన పొందవలసిన బాధ్యత విలేకరులపై ఉందని రంగంపేట యువకులు కొనియాడారు శుక్రవారం పూతలపట్టు మండలం రంగంపేట గ్రామానికి చెందిన నరేష్, గోపి, శేఖర్, వంశీ, శివ, కొంతమంది యువకులు పూతలపట్టు ప్రెస్ క్లబ్‌కి 20 వేల రూపాయలు విలువచేసే ఎల్ఈడి టీవీని వితరణగా ఇచ్చారు. వారిని పూతలపట్ట విలేకరులు పూలమాలతో వారిని సత్కరించారు.

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల ఆహ్వానం

విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం డైరెక్టర్ డా.యన్. విశ్వనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: 2026-27 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాలలో 6వ, 9వ మరియు 11వ తరగతులల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ప్రక్రియ మరియు పరీక్ష విధానం పూర్తి సమాచారం విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో పొందవచ్చని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. యన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో చదువుతూ ఉండాలి. వారు 2014 మే 1 నుంచి 2016 జూలై 31 మధ్య జన్మించి ఉండాలి. దరఖాస్తుల సమర్పణకు గడువు 2025 ఆగస్టు 13వ తేదీ. అలాగే 9వ తరగతి ప్రవేశానికి విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో 8వ తరగతిలో చదువుతూ ఉండాలి. వారు 2011 మే 1 నుంచి 2013 జూలై 31 మధ్య జన్మించి ఉండాలి. 11వ తరగతి ప్రవేశానికి విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో చదువుతూ ఉండాలి. వారు 2009 జూన్ 1 నుండి 2011 జూలై 31 మధ్య కాలంలో జన్మించి ఉండాలి.9 మరియు 11వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2025 సెప్టెంబర్ 23వ తేదీ లోపు దరఖాస్తు చేయవలసి ఉంటుంది. ప్రవేశ పరీక్ష 2026 ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించబడుతుంది. మరిన్ని వివరాలకు 8688888802 / 9399976999 నంబర్లను మరియు వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షల కేంద్రంను సంప్రదించగలరు.

వరలక్ష్మీ వ్రతం పూజలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడం ప్రతి ఏడాది స్త్రీ లు ఆనవాయితీ జరుపుకునే పండుగ వరలక్ష్మీ వ్రతం మండలంలోని ప్రజలు శుక్రవారం ఘనంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. హిందూమత ప్రకారం ఈ పండుగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు. ఎప్పటికైనా ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. మంచి భర్త కుమారులు కలగాలని కూడా యవ్వన స్త్రీ లు పూజిస్తారు. వ్రతం చేయడం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహం, సంపద, ఐశ్వర్యం, శ్రేయస్సు మరియు అదృష్టానికి దేవత ఇంట్లో సుఖసంతోషాలు నెలకొంటాయని వారి నమ్మకం. వివాహిత్య స్త్రీలు నిత్య సుమంగళిగా ఉండాలని అంటే ఎల్లప్పుడూ సౌభాగ్యవతులుగా ఉండాలని ఈ వ్రతం చేసుకుంటారు.

పోలీసుల సూచనలు పాటించి గంగమ్మ జాతరను విజయవంతం చేయండి: డీఎస్పీ

- ఆలయ కమిటీతో అధికారులు, పోలీసుల సమీక్ష సమావేశం
- పంచాయతీ కార్యాలయంలో భద్రత, ఏర్పాట్లపై చర్చ

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట గంగమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులతో మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతర ప్రశాంతంగా, అత్యంత భద్రతగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందిస్తాం అన్నారు. ప్రజల రద్దీ, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శానిటేషన్, విద్యుత్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అన్ని విధాలా సమన్వయం కొనసాగిస్తూ పోలీసుల మార్గదర్శకాలను పాటించాలన్నారు. అనవసరంగా పొరపాట్లు జరగకుండా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులకు ప్రజలతో సరైన సమన్వయం ఉండాలని, పోలీసులకు సహకరించాలని తెలిపారు.భద్రతా చర్యలతో పాటు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు స్పష్టం చేశారు.భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమీక్ష సమావేశంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీఓ ప్రభురావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేశం, టిడిపి పట్టణాధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్ప నాదం, ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జున్ రెడ్డి, పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిటిడి అనుబంధ ఆలయాలలో ఘనంగా సౌభాగ్యం

విశాలాంధ్ర - తిరుపతి : టిటిడి మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆగష్టు 8వ తేదీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా 52 టిటిడి అనుబంధ ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు అందించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోని టీటీడీకి ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. తిరుచానూరు, నారాయణవనం, శ్రీకాకుళం, కార్వేటినగరం, దేవుని కడప, ఒంటిమిట్ట, హైదరాబాద్, సీతంపేట, పిఠాపురం, కీలపట్ల, అనంతవరం, రాజాం, నరిమల్లె, అమరావతి, విజయవాడ తదితర 52 ఆలయాల్లో సౌభాగ్యం కార్యక్రమం కింద సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ, పసుపు దారాలు, కంణాలను స్థానిక అధికారులు, శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. దాతల సహకారంతో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. ఆయా ఆలయాలకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పాకాల
ప్లాటినం లయన్స్ క్లబ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని కొంతమంది పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల ప్లాటినం శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు తులసీరామన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "వేము" ఇంజనీరింగ్ కాలేజ్ మూడవ సంవత్సరం చదువుతున్న టీ పవన్ కుమార్ కు లైన్స్ క్లబ్ ప్రతినిధులు ఎం కుప్ప స్వామి నాయుడు 10 వేల రూపాయలు చెక్కును అందించారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న జి చందీప్రియ కు లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ 10000 రూపాయల చెక్కును అందించారు. వి బి ఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో డైరీ సైన్స్ నందు రెండవ సంవత్సరం చదువు చున్న జి యశ్వంత్ కు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఆర్ వి ప్రసాద్ 10000 రూపాయలు అందించారు.భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి అవసరమైన విద్యార్థులకు ఇదే విధంగా ఆర్థిక సహాయాన్ని అందించాలని సంకల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొరస్వామి నాయుడు, భాస్కర్ శెట్టి , భాస్కర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సత్యవేడు అటవీ పరిధిలో 24 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు - రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం



విశాలాంధ్ర - సత్యవేడు: అటవీ పరిధిలోని జంబుకేశ్వరపురంలో ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి 24 ఎర్రచందనం దుంగలు, రెండు మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీలు ఎండీ షరీఫ్, శ్రీనివాసరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ టీ. విష్ణువర్ధన్ కుమార్ టీమ్ గురువారం సత్యవేడు అటవీ పరిధిలో స్థానిక ఎఫ్బీఓ కె. వేణుగోపాల్ తో కలసి కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజామున జంబుకేశ్వ రపురం నీలగిరి తోటకు చేరుకోగా అక్కడ రెండు మోటారు సైకిళ్ళతో కొంతమంది వ్యక్తులు కనిపించారు. వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా వారిలో కొందరు పారిపోయారు. అయితే ముగ్గురిని పట్టుకోగలిగారు. వారు సమీపంలో దాచిన 24ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకు న్నారు. పట్టుబడిన వారిలో ఒకరు తిరుపతి జిల్లాకు చెందిన వ్యక్తి కాగా, మరో ఇద్దరు తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. వారిని దుంగ లుతో సహ తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ద్రౌపతి దేవి ఆలయంలో వరలక్ష్మి వ్రతం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలో ద్రౌపతి సమేతధర్మరాజుల స్వామి ఆలయంలో వద్ద శుక్రవారం అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలతో మోహనమ్మ టిఫిన్ సెంటర్ వారి కుటుంబ ఆధ్వర్యంలో అభిషేకం అలంకరణ చేయడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మేళం రవి యాదవ్, కమిటీ సభ్యులు రవి రెడ్డి, గౌతమ్ రాజు, లక్ష్మీపతి మొదలి, సాయి రాయల్ భక్తులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు చెక్: ఎస్సై నాగరాజు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో కలిసి రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాల సహాయంతో ఖాళీ స్థలాలను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, మల్లిమడుగు రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో ఇతర అసాంఘిక కార్య కలపాలను గుర్తించి నేరాలు అరికట్టడమే డ్రోన్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు..

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని హైస్కూల్ రోడ్డు ప్రాంతంలో ఉన్న శ్రీ రాజా రాజేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయానికి మహిళలు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మ వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ నారాయణమ్మ పేరంటాలు తల్లి ఆలయంలో రెండోవ శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయానికి మహిళలు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గూడూరు పట్టణ శివారు ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ తాళమ్మ అమ్మ వారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా తాళమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు ఆలయానికి విరివిగా చేరుకొని పూజలు నిర్వహిం చారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

పుత్తూరులో గాలి వాన బీభత్సం

- కూలిన చెట్టు.. దెబ్బతిన్న మూడు కార్లు

- తీగలు తెగిపడి విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీలో గురువారం రాత్రి కురిసిన వర్షం, గాలి బీభత్సంతో 15వ వార్డు రామారావు కాలనీలో 80 సంవత్సరాల భారీ వేపచెట్టు శుక్రవారం వేకువజామున కూలిపోయింది. వాహనాలు దెబ్బతిన్నా ప్రాణనష్టం లేదు. చెట్టు కింద నిలిపిన మూడు కార్లు చిన్నగా దెబ్బతి న్నాయి. విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సరఫరా నిలిపివేశారు. అదృష్టవశాత్తూ ఆ సమయానికి ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. రామారావు కాలనీ ద్వారా రైల్వే స్టేషన్‌కు తరచూ ప్రయాణించే ప్రజలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. గేట్ రిపేర్లు ప్రజలకు ఇబ్బంది. పట్టణ ప్రధాన రహదారి తిరుపతి రోడ్డులోని ఆర్డియం గేట్ నేటి ఉదయం రిపేరు, రాకపోకలు అంతరాయం, గత వారం రోజులుగా మరాఠీ గేట్ రిపేర్ రిపేర్‌లో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షానికి రోడ్లు జలమయంఎంవీ రోడ్డులో వర్షానికి జలమయం కావడంతో, రైల్వే అండర్ బ్రిడ్జిలో భారీగా నీళ్ళు నిలిచిపోవడం, వార్షిక బ్రహ్మోత్సవాల రద్దీ కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. స్థానిక ప్రజలు, ఎమ్మెల్యే, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, పోలీసులు ఈ సమస్యలపై శ్రద్ధ చూపకపోవడంతో పట్టణం కష్టాల్లో కూరుకుపోయింది. ఇకనైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని ఇబ్బందులు తొలగించాలి అని కోరుతున్నారు.

వైభవంగా ముగిసిన వేణుగోపాలస్వామి తెపోత్సవం

- తెప్పపై కొలువుదీరి భక్తులను కటాక్షించిన శ్రీవేణుగోపాలుడు

విశాలాంధ్ర-కార్వేటినగరం: టీటీడీ అనుబంధంగా ఉంటున్న రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తెపోత్సవ వేడుకలు మూడవ రోజు శుక్రవారం వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా వేకువ జామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్ను పట్టు వస్త్ర సుగంధర భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు ధర్మన బాగ్యం కల్పించారు. ఉదయం 9 గంటలకు రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఉత్సవ విగ్రహాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి పుర వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు స్కంధపుష్కరిణీలో ఏర్పాటు చేసిన తెప్పపై ఉభయ దేవేరులతో పాటు. శ్రీవేణుగోపాలుడు 9 పర్యాయాలు విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ క్రమంలో బాగంగా స్కంధపుష్కణీలో భక్తులు కర్పూర నీరాజనాలు వదలి. గోవిందనామస్మరణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్. ఆలయ అధ్యక్షుడు సురేష్కుమార్, టీటీడీ వేద పండుతులు కదిరీష్, గోపాలచారి, రమేష్, షరాబ్ బాబుసురేష్, టీటీడీ సిబ్బంది. పలువురు పాల్గొన్నారు.

పుత్తూరు అర్జుని తపస్మాన్‌లో స్కాట్స్ అండ్ గైడ్స్ సేవలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున అర్జున్ తపస్మాన్ అంగ రంగ వైభవంగా జరిగినది. భక్తుల రద్దీ ఉద్దేశించి స్కాట్స్ అండ్ గైడ్స్ 300 మంది విద్యార్థులతో అర్జుని తపస్ ముందు వరపడి 300 మంది భక్తులు కోరి ఉన్నారు. వారిని బందోబస్తు వారిపై ఎటువంటి తోపులాట్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తును నిర్వహించింది. ఈ కార్యక్రమము జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తూ సహాయకులుగా స్కాట్ మాస్టర్ జయ ప్రకాష్, గజరాజన్, కేశవులు, అశోక్ కుమార్, గైడ్స్ క్యాంప్ ఆఫీసర్ మరియు గైడ్ క్యాప్టెన్ రెడ్డి రాణి, రేంజర్ లీడర్స్ శైలజ, యువశ్రీ, మేఘన, జోష్న, జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో వరలక్ష్మి వ్రతం

విశాలాంధ్ర-పూతల పట్టు: శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు శ్రావణ శుక్ర వారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వ హించడం జరిగింది. స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నకుటోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదానం వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా శ్రీ వరదరాజు స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, సూపర్డెంట్ వాసు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్ర వారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయానికి సమీపంలోని బ్రహ్మ గుడిలో దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. వరలక్ష్మీ దేవి ప్రతిమను తయారుచేసి వివిధ రకాల ఆభరణాలు, పూలతో అలంకరించి సామూహిక వ్రతం నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు పూజలు జరిపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 1,200 మంది భక్తులు విడతల వారీగా వ్రతానికి హాజరయ్యారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం అధికారులు ప్రసాదాలు, పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు. ఆలయ ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు నాగ భూషణం యాదవ్, రవికుమార్, ప్రసాదాల తయారీ ఇన్చార్జి హరిబాబు యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్, వేద పండితులు అర్ధగిరి శర్మ, నీలకంఠ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే కూటమి లక్ష్యం

- ఏడాదిలో పలు కార్యక్రమాలు
- శ్రీకాళహస్తిలో బొజ్జల మార్క్ పాలన
- జడ్పీటీసీ సభ్యురాలు అర్చనాదేవి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తొట్టంబేడు మండల జడ్పీటీసీ సభ్యురాలు అర్చనాదేవి అన్నారు. ఏడాది కూటమి పాలనలో సాగిన, సాగుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాలు, శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాలనకు సంబంధించి మీడియాతో ఆమె మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని డ్వాక్రా పథకాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం ఏడాదిగా కూటమి పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను మహిళల కోసం తీసుకొచ్చారని చెప్పారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను అందించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు చదువుతుంటే అందరికీ ఆ పిల్లల తల్లి బ్యాంకు ఖాతాలో రూ.13వేలు నగదు జమ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, స్వయం ఉపాధి కోసం డ్వాక్రా మహిళలకు సబ్సిడీలు అందివ్వడం, మహిళల భద్రతే లక్ష్యంగా చర్యలు, చేనేత మహిళలకు ఉచితంగా నూలు పంపిణీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. ఇలా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేస్తోందన్నారు. నాడు స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అభివృద్ధే ప్రధాన అజెండాగా పాలన సాగించారని గుర్తుచేశారు. అందులో భాగంగానే 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకల స్థాయికి చేరుకుందన్నారు. అధ్యాత్మికంగానే కాక విద్యపరంగా కూడా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇలా గోపాలన్న చేసిన అభివృద్ధి నేటి తరం ముందు కంటికి కనిపిస్తోందన్నారు. అయితే గత ఐదేళ్లలో శ్రీకాళహస్తిలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన కారణంగా స్కిట్ కళాశాల మూతపడిందని చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన అస్తవస్త్యంగా మారిందన్నారు. శాంతి భద్రతలు దారితప్పాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రికార్డుస్థాయి మెజారిటీతో విజయం సాధించిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తండ్రి బాటలో పయనిస్తూ శ్రీకాళహస్తి అభివృద్ధే లక్ష్యంగా మార్క్ పాలన చేస్తున్నారని చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనను చెక్కబెట్టడంతోపాటు మూతపడిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పునఃప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి పరచి మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన గుడిమల్లం పరశురామేశ్వరాలయ విశిష్టతను దేశవ్యాపితం చేస్తూ అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రిని ఎప్పుడూ లేనంత కడువైభవంగా నిర్వహించి ప్రజలు, భక్తుల అభిమానాన్ని ఎమ్మెల్యే చురగొన్నారని తెలిపారు. తొట్టంబేడు మండలంలో అగస్తీశ్వరాలయాన్ని అభివృద్ధి పరచడంతోపాటు కళ్లిపూడి వాసులకు కలగా మిగిలిన శ్మశాన దారి సమస్యలకు బ్రాంచి కాలువపై వంతెన నిర్మాణం ద్వారా పరిష్కారం చూపారని తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు పంచాయతీల్లో శాశ్వత తాగునీటి పరిష్కారం చూపటమే కాకుండా ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. నాడు గోపాలన్న అభివృద్ధి బాటను అనుసరిస్తూ ఆయన వారసుడు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి సర్వముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇలా రాష్ట్రాభివృద్ధికి, మహిళా సంక్షేమానికి ముఖ్యంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న కృషి, అమలు చేస్తున్న కార్యక్రమాలతో ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు.

వినాయక స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయకస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ రావు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, సూపర్డెంట్ వాసు, సి.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, కోర్టు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు' కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య సూచనలు పుత్తూరు రూరల్ ఉత్తరపు కండిగా పంచాయతీ బూత్ 86వ బూత్ గొల్ల కండిగ గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో, రూరల్ పార్టీ అధ్యక్షుడు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్, ఉపాధ్యక్షులు విష్ణు ప్రసాద్, గ్రామస్తులు వెంకటయ్య, రాఘవులు, అంకయ్య, మురళి, బాలాజీ, గోవిందయ్య, భారతి, గీత, ఆదిలక్ష్మి, నాగరత్న పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయతీ పట్నపల్లి పశువుల ఆసుపత్రి సమీపంలోని చెట్ల కింద పేకాట ఆడుతున్న ఆరు గురిని అరెస్టు చేయడం జరిగినది. వీరు సీఎం నవీన్ గంగినేపల్లి ఎస్ అనిల్ బెల్లమడుగు టీ నాగరాజా రాయల్ పేట ఆర్ చలపతి గంగినేపల్లి సి రెడ్డప్ప బేలుపల్లి ఎం రెడ్డప్ప గుండుగల్లు మరియు తప్పించుకుని పారిపోయిన వారు ఏ అశోక్ పట్నపల్లి వెంకట రామప్ప పట్నపల్లి చంద్రు పట్నపల్లి దేవ పట్నాపల్లి లను త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసు వారు తెలియజేశారు. పేకాడుతున్న వీరు అనేక రోజుల నుండి తప్పించుకు తిరుగుతున్నారని వీరిని పట్టుకోవడంలో పోలీసు వారు ఎంతో చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని తెలుస్తున్నది. పేకాటరాయుళ్లను పట్టుకోవడంలో తమకు సహకరించిన తమ సిబ్బందిని ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ పరశురాముడు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఆగస్టు, 09, శనివారం ఉదయం 8.00గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఇది సబ్ స్టేషన్ నిర్వహణ పనులు, చెట్లు కత్తిరింపు వంటి కారణాల వల్ల జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ వ్యవధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకొని సహకరించాలని పట్టణ శాఖ ఏఈ జై సాయి, గ్రామీణ శాఖ ఏఈ భాస్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చిత్తూరులో ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలో శుక్రవారం ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు జరిగాయి. నగరంలోని పొన్నెమ్మ గుడి, దుర్గమ్మ గుడి రాజరాజేశ్వరాలయంలో వరలక్ష్మీ వ్రత వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని ప్రధాన అమ్మవారి ఆలయాలు ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి ఆలయాల్లో మహిళలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం నోములను నిర్వహించారు. వరలక్ష్మీ వ్రత పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే ప్రధాన ఆలయాలను సుందరంగా అలంకరించారు.

కరెంటు స్తంభం కూలిపోవడంతో తృతిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం గౌనుతిమ్మెపల్లిలో గురువారం రాత్రి ఒక మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి కరెంటు స్తంభం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అక్కడి ప్రజలు తెలియజేస్తున్నారు. గతంలో ఇటువంటి కరెంటు ఫోల్లను మరమ్మతులు చేయాలని ప్రచార మాధ్యమాలలో ప్రచురించడం జరిగినది. విద్యుత్ శాఖలో అధికారుల కొరత వల్ల పనులు సకాలంలో జరగడంలేదని తెలుస్తున్నది.ఏది ఏమైనప్పటికీ మండలంలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యుత్ శాఖ వారిని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.

పౌర్ణమి సందర్భంగా అన్నదానాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రావణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తిలో అన్న దానం కార్యక్రమాలు జరిగాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దుకాణాల సముదాయం వద్ద శివ ఆడియోస్ అధినేత భూపతి ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓంకార స్వామి మఠం నిర్వాహకుడు రామస్వామి ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. బాపూజీ వీధిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కూడా అన్నదానం జరిగింది.

ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని చిట్టత్తూరు అరుంధతి వాడలోని మాతమ్మ ఆలయం వద్ద ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఇర్ల రాజా మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు, స్వీలు పంపిణీ చేశారు. అనంరతం గ్రామంలో నాయకులు, కార్యకర్తలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మార్పీస్ యువసేన అధ్యక్షుడు మన్నేపలి ఈశ్వర్‌మాదిగ, పట్టణాధ్యక్షుడు వెంకటముని మాదిగ, సీనియర్ నాయకులు కృష్ణయ్యమాదిగ, మహేష్ మాదిగ, బాలరాజుమాదిగ, మోహన్ మాదిగ, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు: రెడ్డి వారి గురవారెడ్డి

విశాలాంధ్ర-ఏర్పేడు: అభివృద్ధి ప్రదాత సీఎం నారా చంద్రబాబునాయుడు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తోందన్నారు. శ్రీ శక్తి పథకానికి సంవత్సరం 1500 కోట్లు వరకు ఖర్చు అవుతుందన్నారు ఆ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు అదేవిధంగా బీసీ వర్గాలైనటువంటి చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందజేయడం వారు కట్టిన జీఎస్టీ లో 5% రియంబర్స్మెంట్ చేయడం వారికి 546 కోట్లతో పెన్షన్ అందజేయడం అదేవిధంగా ఆదరణ మూడు ద్వారా ఉచితంగా పనిముట్లు అందజేయడం ఆ విధంగా చంద్రబాబు నాయుడు బీసీ బాంధవుడు అని అన్నారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి జగన్మోహన్ రెడ్డి పరిపాలన విధ్వంసాన్ని గుర్తించి వారు ప్రజలకు భవిష్యత్ గ్యారెంటీబాబు షూరిటీ కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ పథకాలు హామీ ఇవ్వడం జరిగింది అన్నారు సంవత్సరకాలంలో జరిగినటువంటి అభివద్ధి సంక్షేమం గురించి మీ ఇళ్ల వద్దకే సుపరిపాలన తొలి అడుగు పేరుతో నాయకులందరూ వచ్చి తెలియపరచడం జరిగిందన్నారు తీసుకొచ్చినటువంటి శ్రీ శక్తి పథకానికి హర్షం వ్యక్తం చేస్తూ చేనేత కార్మికులకు తీసుకొచ్చినటువంటి వరాలను స్వాగతిస్తూ రోజు మీడియా సమావేశం ద్వారా వారికి కతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లా యువత మాజీ ఉపాధ్యక్షులు డి నాగేశ్వరరావు నివేజక మహిళా అధ్యక్షురాలు కష్ణవేణి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మునయ్య మండల పార్టీ నాయకులు మురళియాదవ్ హరి తదితరులు పాల్గొన్నారు.

దసరా బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరులోని గిరింపేట శ్రీ దుర్గమ్మ తల్లిని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కిఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమ్మవారిని, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీదుర్గాంబ దేవస్థానము దసరా బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, గురజాల జీవన్, అట్లూరి శ్రీనివాసులు, ఇతర నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పీ4 కార్యక్రమానికి హాజరైన శ్రీకాళహస్తి వాసి జహీర్ అహ్మద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడలో శుక్రవారం మార్గదర్శి బంగారు కుటుంబం పి4పై సీఎం చంద్రబాబునాయుడు ప్రసంగించారు. ఈ ఇందులో పలువు వ్యాపారవేత్తలు, ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో కతార్‌లో ఉంటున్న ఎన్ఆర్ఐ జహీర్ అహ్మద్ ఈ సభలో పాల్గొన్నారు. అందులో సీఎంను కలిసి స్పెషల్ యూనిక్యూ ప్రాలిమార్ నోట్‌ను ఎన్నారైల తరుపున సీఎంకు అందజేశారు. ఈయనతో పాటు స్వీడన్లో ఉంటున్న ఉన్నం నవీన్ కూడా పాల్గొన్నారు.

రుణ మేళాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వ్యాపారస్థులకు రుణమేళాను నిర్వహించారు. అందులో భాగంగా కేంద్ర పథకాలు అయిన ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకాలను, ఎస్‌బిఐ కొత్తగా ప్రవేశపెట్టిన థకాలను వివరిస్తూ ర్యాలీ చేశారు. ఈ పథకంలో వ్యాపారులకు జీఎస్టీ, ఐటీ రిటర్న్స్‌ను అనుసరించి గంట వ్యవధిలో రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిన్ బ్రాంచ్ చీఫ్‌మేనేజరు ఫణికుమార్, ఏడీబీశాఖ చీఫ్ మేనేజరు మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

విశాలాంధ్ర-కార్వేటినగరం: వరలక్ష్మీ వ్రతం వేడుకలను మహిళలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అనుసందానంగా ఉన్న శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయఆవరణంలో వెలసి ఉన్న శ్రీమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూల విరాట్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే ఆలవరణంలో ఉన్న ఊంజల్ మండపం వద్ద అమ్మవారికి టీటీడీ వేదపండితులు వేద మంత్రాల నడుమ పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, నారికేళీ జలాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని పట్టు వస్త్ర,సుగంధ భరిత పుష్పమాలికలు. విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వరలక్ష్మీ వత్రాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో దంపతులు అమ్మవారి వ్రతంలో పాల్గొన్నారు. భక్తులకు టీటీడీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమ వంటి సామగ్రిని అందించారు. అలాగే మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీదౌపదీ ధర్మరాజుల స్వామి ఆలయంలో అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షురాలు మోహనకుమార్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి వరలక్ష్మీ వ్రతం పూజా సామగ్రిని అందించారు. దీంతో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. వ్రతంలో పాల్గొన్న మహిళలకు గాజులు, జాకెట్లు, లక్ష్మీదేవి చిత్రపటాన్ని అందించారు. మధ్యాహ్నం వెయ్యి మందికి అన్నదానం చేపట్టారు. ఆదే విధంగా మండలంలోని ఆశత్తూరు సమీపంలో వెలసి ఉన్న ముత్యాలమ్మ, బంగారమ్మ, పడివేటమ్మ ఆలయాల్లో కూడా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని నోచుకున్నారు ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ద్రౌపదీదేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో వ్యక్తి కి 20 ఏళ్ళు కారాగార శిక్ష

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి వివాహం చేసుకున్న కేసులో నిందితునికి 20 సంవత్సరాలు కారాగార శిక్ష పడినట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. వివరాలలోకి వెళితే.. వెదురుకుప్పం మండలం లోని మొండివెంగన పల్లె కు చెందిన లోకేష్ 2022 వ సంవత్సరంలో 14 సంవత్సరములు వయస్సు కలిగిన మైనర్ అమ్మాయిని మోసపూరిత మాటలతో నమ్మించి పెళ్లి చేసుకున్నారు. తాను మైనర్ బాలిక అని తెలిసి తన తల్లి తండ్రులకు తెలియకుండా ఊతుకోటకు తీసుకువెళ్లి గుడిలో పెళ్లి చేసుకొన్నారు. ఇదే విషయాన్ని తమ కూతురు కనపడలేదని ఆమె తల్లిదండ్రులు చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో 04.02.2022 వ తేదీన పిర్యాధు చేశారు. పోలీస్ లు మిస్సింగ్ కేసు గా క్రైమ్ నెంబర్ 53/22 గా ఐపీసీ సెక్షన్లు 344, 376 (2), పోక్సో చట్టం సెక్షన్లు 5(1) ఆర్ /డబ్ల్యూ6 లతో కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేశారు.తిరుపతి డిఎస్పీ చిత్తూరు పోక్సో కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. చిత్తూరు పోక్సో కోర్ట్‌లో కేసును విచారణ చేసి నిందుతుడు లోకేష్ ను దోషిగా నిర్ధారణ చేసినట్లు తెలిపారు. దీంతో పోక్సో కోర్టు న్యాయమూర్తి నిందుతుడు లోకేష్‌కు 20 సంత్సరములు కారాగార శిక్ష, రూ.9500 జరిమానా విధించారని పోలీసులు తెలిపారు.

9న గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రావణ ఉపకర్మ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఆగస్టు 9న శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6.30 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ కృష్ణ స్వామివారిని కపిలతీర్థంలోని ఆళ్వార్‌తీర్థంకు తీసుకువెళ్లి, స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారు ఆర్.ఎస్. మాడ వీధిలోని శ్రీ వైఖానసాచార్యులు ఆలయంలో ఆస్థానం నిర్వహించి, అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

తొండమాన్‌పురం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

విశాలాంధ్ర-తిరుపతి: తొండమాన్‌పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా శు క్రవారం ఉదయం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చతుష్టార్చన, పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో మూలమూర్తులు, ధ్వజస్తంభం, పరివార దేవతలకు, ఉత్సవ మూర్తులకు పవిత్రలు సమర్పించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుదీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ దంపతులు శ్రీ వర మహాలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సూపరిండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్లు ప్రసాద్ సుభాస్కర్ నాయుడు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం కలెక్టర్ దంపతులకు వేదఆశీర్వచనం మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వివిధ వేషధారులు కలెక్టర్ తో ఫోటోలు తీసుకున్నారు.

అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముద్దాయిలు అరెస్ట్

విశాలాంధ్ర-గూడూరు: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముద్దాయిలను అరెస్టు చేసిన సంఘటన గూడూరు ఒకటవ పట్టణ పరిధిలోని రైల్వే క్వార్టర్స్ దగ్గర చోటు చేసుకుంది. ఒకటవ పట్టణ ఎస్.ఐ తిరుపతయ్య కథనం మేరకు గూడూరు పట్టణానికి చెందిన పాలేపు హనుమంతు, పర్వతాల గణేష్ ఇద్దరు కలిసి 600 గ్రాములు కల్గిన 33 గంజాయి ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వీటి విలువ 16 వేల ఐదువందల రూపాయలు ఉంటుందన్నారు. గంజాయి పొట్లాలను స్వాతి మెడికల్ షాప్, సి.వి.సి మెడికల్ షాప్ మధ్య ఉన్న సన్నని సందులో దాచి పెట్టీ విక్రయిస్తున్నారని తెలిపారు అన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన నయీంతో పాటు ఇతరులను గుర్తించమని వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. గంజాయిని విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు.

దక్కిలిలో మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-తిరుపతి: వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు... ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా డక్కిలి మండల కేంద్రం నందు పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గక్కిలి మండల కేంద్రం నందు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు 50 లక్షల నిధులతో ఓపి బ్లాక్ మరియు ల్యాబ్ లను ప్రారంభించిన కురుగొండ్ల రామకృష్ణ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణ ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుపై ప్రజలను కురుగొండ్ల ఆరా తీశారు. ఈ నెల ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడి. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కురుగొండ్ల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, మండల కమిటీ సభ్యులు, యువత, ఎన్టిఎస్ఎఫ్ కమిటీ సభ్యులు, ఐటీడీపి నాయకులు, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారధ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

17 ఏళ్ల సత్యవేడు శ్రీసిటీ ప్రగతి ప్రస్థానం

రూ.45 వేల కోట్ల పెట్టుబడులు, 31 దేశాలకు చెందిన 240 పరిశ్రమలతో సుస్థిర అభివృద్ధి

విశాలాంధ్ర-సత్యవేడు: భారతదేశ పారిశ్రామిక నమూనాను మార్చి ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన శ్రీసిటీ దిగ్విజయంగా తన 17 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష నుండి పుట్టిన శ్రీసిటీ అనతి కాలంలోనే ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌళిక వసతులతో అత్యధిక పారిశ్రామిక పెట్టుబడులను ఆకరిస్తూ, దేశంలోని వివిధ పారిశ్రామిక నగరాలలో అగ్రగణ్యంగా నిలిచింది. ఇందులో భాగంగా ప్రపంచ తయారీ కేంద్రంగా.. ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులో తిరుపతి జిల్లాలో 2008, ఆగస్టు 8న ప్రారంభించబడిన శ్రీసిటీ, 8,000 ఎకరాల విస్తీర్ణంలో భారతదేశంలో అతిపెద్ద ఏకీకృత వ్యాపార నగరం ఈ పారిశ్రామిక కేంద్రం దాదాపు 45 వేల కోట్ల పెట్టుబడులతో 31 దేశాలకు చెందిన 240 ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు నిలయమైంది. 35 జపనీస్ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తూ, దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలిచింది. తన ప్రయాణంలో శ్రీసిటీ పలు అద్భుతమైన మైలురాళ్లను అధిగమించింది.

రూ.65,000 కోట్లకు పైగా ఎగుమతులు చేపట్టింది. 65,000 ప్రత్యక్ష ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. వీరిలో 52 శాతం మహిళలు ఉంటూ "స్త్రీ సిటీ" అనే బిరుదు దక్కించుకుంది. నాలుగు ఓడరేవులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు సమీపంలో వుంటూ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఐజిబిసి గోల్డ్-రేటెడ్ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్‌తో "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" నినాదానికి ప్రతిబింబంగా అవతరించింది. ఆత్మనిర్భర్ భారత్' కు కార్యరూపం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిశీల విధానాల ప్రోత్సాహంతో 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు దర్పంలా నిలిచింది. టూత్ బ్రష్‌ల నుండి ఆటోమొబైల్స్ వరకు, స్టీల్ ఫాస్టెనర్‌ల నుండి మెట్రో కోచ్‌ల వరకు, ఫుడ్ ప్రాసెసింగ్ నుండి ఎయిర్ కండిషనర్‌ల వరకు విభిన్న తయారీ రంగాలకు చెందిన కోల్గేట్, మోండెలెజ్, డైకిన్, ఆల్‌స్టామ్, కెల్లాగ్స్, ఇసుజు, కింబర్లీ-క్లార్క్ వంటి గ్లోబల్ సంస్థలు దేశీయ మార్కెట్‌లకు అవసరమైన ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తాయి. 60 కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తాయి. భారతదేశ విదేశీ మారక నిల్వలను బలోపేతం చేస్తాయి.ఎయిర్ కండిషనింగ్ తయారీలో అత్యంత వ్యూహాత్మక నగరంగా ప్రాముఖ్యత సంతరించుకుంది.2027 నాటికి శ్రీసిటీ భారతదేశ ఏసి అమ్మకాలలో 60 శాతం కంటే ఎక్కువగా మరియు దేశ ఏసి ఎగుమతుల్లో 80 శాతం వాటాను కలిగి ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి.ఈ విజయం ప్రముఖ ప్రపంచ తయారీ గమ్యస్థానంగాభారతదేశం స్థానాన్ని బలోపేతం చేస్తుంది.2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీసిటీకి అదనంగా 2,000 ఎకరాలను కేటాయించడం దాని శ్రీసిటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను గుర్తించింది.ప్రపంచ ప్రఖ్యాత సంస్థలలో ఒకటైన ఎల్జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీలో అడుగుపెట్టడం మరో ప్రధాన మైలురాయి.300 ఎకరాలలో రూ.7,000 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, మరిన్ని పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నట్లు అంచనా. అదే సమయంలో దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లకు స్థానిక ఉపకరణాల తయారీని ఇది పెంచుతుంది. శ్రీసిటీ నమూనాకు జాతీయ గుర్తింపు.. శ్రీసిటీ ప్రగతి ప్రయాణం జాతీయ దృష్టిని ఆకర్షించడం విశేషం. శ్రీసిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తయారీ రంగం ఆర్థికంగా బలపడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కితాబిచ్చారు. శ్రీసిటీ భవిష్యత్ వృద్ధి భారతదేశ జిడిపికి కీలకమని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభివర్ణించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పారిశ్రామిక నమూనాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. నీతి ఆయోగ్ సిఇఒ డాక్టర్ బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం శ్రీసిటీ పర్యావరణ నిర్వహణ, ప్రపంచ సమ్మిళితత్వాన్ని కొనియాడారు. ఈ ప్రాంతం యొక్క నీటి నిల్వ వినియోగ విధానాలు, వరద నివారణ వ్యవస్థలను హైలైట్ చేశారు. వర్క్-లివ్-లెర్న్-ప్లే' సూత్రంతో ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ లుగా విభజించబడి సమ్మిళిత వృద్ధికి చిరునామాగా మారిన శ్రీసిటీ మోడల్ భారతీయ పారిశ్రామిక ప్రణాళికలో అరుదైనది. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్, కోపెన్‌హాగన్ బిజినెస్ స్కూల్ మరియు భారతదేశంలోని ఐఏఎస్ శిక్షణ అకాడమీలు వంటి ప్రముఖ సంస్థలు శ్రీసిటీ మోడల్‌ను భవిష్యత్తు అభివృద్ధికి ఒక ప్రామాణికంగా నమోదు చేశాయి. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ విజన్ 2047 లో భాగంగా ఆర్థిక అభివృద్ధిపై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీసిటీ మోడల్‌ను అనుసరించాలని గట్టిగా సిఫార్సు చేయడం గమనార్హం. వ్యాపారమే కాదు. సామాజిక సేవలోను.. పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు పరిసరప్రాంతాల సామాజిక ఆర్థికాభివృద్ధిలోను శ్రీసిటీపాత్ర, ప్రభావం శ్లాఘనీయం. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా నాణ్యమైనవిద్య, మెరుగైనఆరోగ్యసేవలు, సామాజిక మౌళికసదుపాయాలు, జీవనోపాధి వంటి వివిధ కీలక సామాజిక అవసరాలపై సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు గత 17 ఏండ్లుగా కొనసాగిస్తున్నారు.17వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుని శుక్రవారం (8.8.2025) తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ తో కలసి శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పలు పరిశ్రమల ఉద్యోగులు, విద్యార్థులు ఇందులో రక్తదానం చేశారు.ప్రపంచ పటంలో స్థానంఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల నుండి "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" వరకు శ్రీసిటీ 17 సంవత్సరాల ప్రయాణం దాని దార్శనికత, స్థితిస్థాపకత, సమ్మిళిత వృద్ధిని చాటి చెబుతోంది. పెట్టుబడుల కేంద్రంగానే కాకుండా, ప్రణాళికాబద్ధమైన సామాజిక మౌళిక సదుపాయాల ద్వారా భారతదేశ పారిశ్రామిక భవిష్యత్తును రూపొందించే అత్యుత్తమ ప్రదేశంగా ప్రపంచ పటంలో శ్రీసిటీ స్థానం దక్కించుకుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

సుస్థిర ప్రగతి దిశగా మరింత ముందుకు

డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీసిటీ

నేను పుట్టిన ప్రాంతానికి ఏదైనా చేయాలన్న బలమైన కోరికతో పురుడుపోసుకున్న శ్రీసిటీ, నేడు ప్రపంచ తయారీ గమ్యస్థానంగా మారడం ఎంతో సంతోషంగా వుంది. పరిశ్రమలు, ఉపాధితో పాటు సామాజిక వసతుల కల్పనపై ప్రస్తుతం దృష్టి సారిస్తున్నాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహక పారిశ్రామిక విధానాలు, సహకారం భవిష్యత్తులో శ్రీసిటీని సుస్థిర ప్రగతి దిశగా మరింత వేగంగా ముందుకు నడిపిస్తుంది.

స్వర్ణ రథంపై సిరులతల్లి విహారం

కన్నుల పండువగా సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శ్రీ వర మహాలక్ష్మి వ్రత మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటల నుంచి సిరుల తల్లి స్వర్ణ రథంపై అంగరంగ వైభవంగా విహరించారు. రథం అలంకరించిన బంగారు వెలుగుల్లో శోభాయానంగా సాగింది. ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారి అష్టలక్ష్మి అవతారాలు, భక్తుల భజనలు, నాట్యాలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నాదం ఇవన్నీ కలసి భక్తి తరంగాల్ని మరింత అందంగా మారాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తిరుచానూరుకు తరలివచ్చి, మాడవీధుల్లో శ్రీ పద్మావతి అమ్మవారిని, శ్రీవర మహాలక్ష్మి దివ్య స్వరూపాన్ని కనులారా ఆస్వాదించారు. స్వర్ణ రథోత్సవంతో తిరుచానూరు మాడ వీధుల్లో ఒక ఆధ్యాత్మిక పండుగలా మారింది. ఈ రథోత్సవాన్ని టిటిడి ఈవో శ్యామల రావు దంపతులు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, విజివోలు సురేంద్ర, రాంకుమార్, ఏఈవో దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, శ్రీనివాసచార్యులు, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ప్రసాద్, సుభాష్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జలం విలువ తెలుసుకో.. సంరక్షణ బాధ్యత తీసుకో

విశాలాంధ్ర ఖైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామపంచాయతీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా, జడ్పీ హైస్కూల్ కు వెనుక, రహదారిని ఆనుకొని ఉన్నటువంటి మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకున్నది. ఈ ట్యాంకును అటవీ శాఖ అధికారులు ఎఫ్డిఏ స్కీము క్రింద 2007 సంవత్సరంలో ఒక లక్ష 22 వేల రూపాయలతో నిర్మించుటకు పూనుకున్నది, స్థల దాతలు భజంత్రీ బి మునస్వామి బి మునెమ్మ విరాళంగా ఇవ్వడంతో ఆ స్థలంలో త్రాగునీటి కొరకు, పరిసర ప్రాంతాలలోని కాలనీవాసుల కొరకు నిర్మించడం జరిగినది. గత 18 సంవత్సరాల నుండి ఆ ప్రాంత ప్రజలు ఈ మంచినీటి ట్యాంకు పైనే ఆధారపడి ఉన్నారు. రెండు సంవత్సరాలకు పూర్వం మండల కేంద్రంలో త్రాగునీటి కొరకు పెద్ద నీటి ట్యాంకును నిర్మించడం జరిగినది. పనులన్నీ పూర్తి అవ్వడంతో ఈ ట్యాంకును పక్కనపెట్టి దాన్ని వాడుకోవచ్చు అని అనుకున్న ప్రజలకు ఇప్పటివరకు ఆ ట్యాంకు ద్వారా నీటి సప్లై ని ఇవ్వలేదని అక్కడి ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పుడు వాడుతున్న పాత ట్యాంకు మరమ్మతులు చేయక నెరులు చీలి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు అనిపిస్తున్నది.నీళ్ళు మొత్తం ధారాపాతంగా వెళుతున్నది.ట్యాంకు కూడా మరమ్మతులకు నోచుకోలేదు. మరమ్మతులు చేయడానికి వెళితే ఎక్కడ కూలిపోతుందో అని భయమేసి మరమ్మత్తులు చేయనట్లు తెలుస్తుంది. లోపల అంతా పాచి పట్టి ఉన్నది. కానీ గ్రామ ప్రజలు ఆ నీటినే త్రాగడానికి వాడుతున్నారు."జలం విలువ తెలుసుకో సంరక్షణ బాధ్యత తీసుకో "అనే ప్రావర్బ్ గతంలోనే ఈ ట్యాంకు పై రాసి ఉన్నది,కానీ దీనికి విరుద్ధంగా జలాన్ని వృధా చేస్తున్నారు. బిస్లరీ వాటర్ తాగే ఈ కాలంలో పాచి పట్టిన ఆనీటినే అక్కడి ప్రజలు తాగుతున్నారు. ఈ నీటిని తాగి రోగాల బారిన పడకుండా ప్రజలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పటికైనా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చొరవ చూపి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నటువంటి నీళ్ల ట్యాంకును ప్రారంభించి, ప్రజల కు నీళ్ల సౌకర్యం కల్పించాలని తీర్థం గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. పంచాయతీ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ నీళ్ల ట్యాంకు పై దృష్టి సారించి ట్యాంకును ప్రారంభించడంలో చొరవ చూపాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

అమ్మవారి సేవలో మంత్రి డోలా

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు శుక్రవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సూపరిండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మంత్రికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం అమ్మవారి గుడి ముందు కూటమి నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, అమిలినేని మధు, సింగల్ విండో చైర్మన్ మధుశేఖర్, తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి, నాయకులు శ్రీధర్ నాయుడు, కత్తి సుధాకర్, పేరూరు శ్రీను, హరీరామ్ రెడ్డి, సాయి రాయల్, వాసు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ వర్షం వస్తే ప్రధాన రహదారులు చెరువుల తలపిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వచ్చినప్పుడు ల్లా వర్షపు నీళ్ళు నిండిపోవడంతో ప్రయాణికులు బస్టాండ్ లోపల పోవడానికి కూడా వీలు లేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడానికి చూస్తే ప్రయాణికుల పట్ల ఎంత నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు తెలుస్తుందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో డి వి ఎం, డి.ఎం, సి.టిఎం కార్యాలయాలు ఉన్నప్పటికీ ఆఫీసు ముందు చెరువుల ఉంటే పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి దర్పణం పడుతుందన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు దీనిపై దృష్టి సారించి బస్టాండ్ ముందు నీళ్లు నిలువ లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి సి గోపీనాథ్,జిల్లా కార్యవర్గ సభ్యులుకే. మణి, దాసరి చంద్ర, పి రఘు లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాళెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134